
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.3। కనిష్ఠం 17.7
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
శనివారం 16 మార్చి 2024





సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు



నేడు జిల్లాకు.. ఉప ముఖ్యమంత్రి రాక

- గతేడు మార్చి 16న జిల్లా నుంచే 'పీపుల్స్ మార్చ్'కు శ్రీకారం
- పాదయాత్ర సమయంలో పలు సమస్యల పరిష్కారంపై మల్లు భట్టి విక్రమార్క హామీలు
- కుప్టి, చిక్‌మన్, దేగామ ప్రాజెక్టులకు మోక్షం లభించేనా?
- జిల్లా నుంచే దేవరకొండ వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర
- బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామాన్ని దత్తత తీసుకునే అవకాశం
- భట్టి తొలి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

ఆదిలాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి)/బజార్‌హత్నూర్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం జిల్లాకు రానున్నారు. గతేడు మార్చి 16న జిల్లా నుంచే పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్రను చేపట్టారు. శనివారానికి పాదయాత్ర చేపట్టి సరిగ్గా ఏడాది కావడంతో సెంటిమెంటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా నుంచే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి రానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. గత యేడాది మార్చి 16న బజార్‌హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామం నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ జోడో యాత్రలో భాగంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. అశేషజనం మధ్య ఆయన పాదయాత్రను ప్రారంభించారు. మొదట పిప్రి గ్రామంలో బహిరంగ సభను నిర్వహించి.. ఆ తర్వాత ఇచ్చోడ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. వెనుకబడిన జిల్లాగా పేరుపొందిన ఆదిలాబాదులోనే అనేక సమస్యలు ఉన్నాయని తెలుసుకుని అందుకే ఆదివాసీ జిల్లా ఆదిలాబాదులోని మారుమూల మండలమైన బజార్‌హత్నూర్‌లోని పిప్రి గ్రామం నుంచి సమస్యలను తెలుసుకునేందుకే పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఐదురోజుల పాటు దాదాపు 80కిలోమీటర్లు మేర పాదయాత్ర కొనసాగింది. రాష్ట్రం మొత్తమీద వెయ్యి కిలోమీటర్ల మేరకు 30 నియోజకవర్గాల పరిధిలో 500 గ్రామాలలో పాదయాత్ర చేసి ఖమ్మం జిల్లా దేవరకొండ వరకు కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తొలిసారి జిల్లాకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనపై జిల్లావాసులు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు.

ప్రాజెక్టుల పునరుద్ధరణపై ఆశలు

జిల్లాలోని పలు ప్రాజెక్టుల పునరుద్ధరణపై అన్నదాతలు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. బజార్‌హత్నూర్ మండలంలోని దేగామ, అడేగామ ప్రాజెక్టులతో పాటు నేరడిగొండ మండలంలోని కుప్టి, సిరికొండ మండలంలోని చిక్‌మాన్ ప్రాజెక్టు, జైనథ్ మండలంలోని కోర్టా-చనకా బ్యారేజీ నిర్మాణాలకు అదనంగా నిధులను మంజూరు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఉన్న సరిపడేంత పంట భూములకు సాగునీరు అందకపోవడంతో రైతులు యాసంగి పంటలను సాగు చేయలేకపోతున్నారు. వర్షాధార పంటలను సాగు చేస్తున్నా.. అధిక వర్షాల వల్ల సరైన దిగుబడి రాకపోవడంతో వ్యవసాయంలో నష్టాల పాలవుతున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల ను పునరుద్ధరిస్తే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. జిల్లాలో వర్షపాతం ఆశించిన స్థాయిలోనే నమోదవుతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టక పోవడంతో సారవంతమైన నల్లరేగడి నేలలు బీడువారి పోతున్నాయి. అలాగే నిధుల కొరత కారణంగానే జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికావడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యా నికి గురైన జిల్లా ప్రాజెక్టులను కొత్త ప్రభుత్వం పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరు అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి గత ప్రభుత్వం డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) పూర్తి చేసింది. 2018 బడ్జెట్‌లో రూ..794 కోట్లను ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించినప్పటికీ టెండర్ దశ పూర్తి కాలేదు. మరోసారి నీటి పారుదల శాఖ అధికారులు నిర్మాణ వ్యయాన్ని పెంచుతూ రూ.1324 కోట్లతో అంచనాలు తయారు చేశారు. 5.32 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 3.32 టీఎంసీల నీటిని కడెం ప్రాజెక్టుకు విడుదల చేయడంతో కడెం ఆయకట్టు ద్వారా దాదాపుగా 68 వేల ఎకరాలకు సాగు నీటిని అందించే అవకాశం ఉంది. మిగితా నీటిని సాగునీటితో పాటు ఇతరత్రా అవసరాల కోసం వినియోగించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సుమారుగా 30 వేల ఎకరాలకు ఎత్తిపోతల ద్వారా సాగునీటిని అందించవచ్చు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు ఇలా..

- శనివారం ఉదయం 10.30 నిమిషాలకు జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం పరిధిలో గల పిప్రి గ్రామానికి చేరుకొంటారు
- 10.30 నుంచి 10.40 నిమిషాలకు ఆదివాసీ సంప్రదాయ నృత్యంతో ఆయనకు ఘనస్వాగతం పలుకుతారు.
- 10.45 నిమిషాలకు సభాస్థలిని చేరుకుంటారు.
- 10.45 నుంచి 11.15 నిమిషాలకు అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలిస్తారు.
- 11.15 నుంచి 11.30 నిమిషాలకు రోడ్డు నిర్మాణ పనులకు 4.60కోట్ల నిధులతో భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తారు
- 11.30 నుంచి 12.15 నిమిషాలకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సంభాషణ
- 12.15 నుంచి 12.30 నిమిషాల వరకు లబ్ధిదారులకు ఎంఎస్ఎంఈ యూనిట్స్ చెక్కులు అందజేస్తారు.
- 12.30 నిమిషాలకు ఉపముఖ్యమంత్రి ప్రసంగం
- 01.00 లంచ్ ప్రారంభం

కుంటాలకు నిరంతరంగా నీటి పరవళ్లు

రాష్ట్రంలో ఎత్తైన కుంటాల జలపాతానికి నిరంతరంగా నీటిని సరఫరా చేయడంతో జలకళను సంతరించుకుంటుంది. ఇంతటి ప్రాధాన్యత గల ప్రాజెక్టు నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు. అంతేకాకుండా సిరికొండ మండలంలోని చిక్‌మన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని రీ డిజైన్ చేసి పునర్ నిర్మాణం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు. గతంలో పాదయాత్రలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం చిక్‌మాన్ ప్రాజెక్టును పునర్నిర్మించి సాగునీటి సామార్థ్యాన్ని మరింత పెంచినట్లయితే నియోజకవర్గం సస్యశామలంగా మారనుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

భట్టికి కలిసి వచ్చిన పిప్రి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పిప్రి గ్రామం సెంటిమెంట్‌గా మారింది. బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామం నుంచే పాదయాత్ర చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి రాగానే పిప్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ఇచ్చిన మాట ప్రకారం దత్తత తీసుకునే విషయంపై అధికారిక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా రాష్ట్రంలోనే పిప్రి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దే అవకాశం ఉంది. యేడాది తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మళ్లీ పాదయాత్ర ప్రారంభించిన రోజునే గ్రామానికి వచ్చి ప్రత్యక్షంగా దత్తత తీసుకునే విషయాన్ని ప్రకటించనున్నారు. దీంతో పిప్రి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామం నుంచి అంతర్ రాష్ట్ర రహదారి నిర్మాణం పూర్తయినప్పటికీ గత ప్రభుత్వం రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామస్థులకు ఆశించిన స్థాయిలో నష్ట పరిహారం చెల్లించక పోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. అలాగే రోడ్డు విస్తరణకు ఆటంకాలు ఏర్పడడంతో అర్థాంతరంగానే నిలిచిపోయింది. కొత్త ప్రభుత్వమైనా రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గోండి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

● రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఉట్నూర్, మార్చి 15: గోండి బాషను రాజ్యాంగంలోని రెండు షెడ్యూల్‌లో చేర్చాలని రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషం రావు మంత్రి సీతక్కను కోరారు. శుక్రవవారం ఉట్నూర్ వచ్చిన మంత్రి సీతక్కను కలిసి ఆదివాసీ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. అలాగే గోండి భాష డిక్షనరీ తయారు చేయుటకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. అట్లాగే బ్రిటిష్ కాలంలో గిరిజనులకు ప్రత్యేక గిరిజన కాలం ఉండేదని ప్రస్తుతం అది లేదని ప్రస్తుతం రాబోయే సెన్సెస్‌లో గోండి ధర్మకాలం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గోండి సంస్కృతి, సంప్రదాయాల రక్షణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక పుస్తకాన్ని తయారు చేయాలని అన్నారు. గోండి ధర్మమైనటువంటి జంగుబాయి దీక్ష పవిత్రమైనటువంటి దీక్షకు దీక్ష భూమి జంగావ్ లక్షలాది మంది దీక్ష స్వీకరించి చెడు వ్యసనాలకు దూరమై సన్మార్గంలో నడుస్తున్నారన్నారు. జంగావ్‌లో జంగుబాయి దీక్షదారులకు సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలోని గోండులకు సంబంధించిన గుసాడి దండారి పుష్యవాసం పెర్సపెన్ మొదలగు కొమురంభీం, సమ్మక్కసారక్క వాటికి ప్రభుత్వ సెలవులు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, దసరాకు సంక్రాంతికి బదులు.. దీపావళి దండారి సెలవులు, అట్లాగే పుష్యమాసంలో సెలవులు మంజూరు చేయాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పర్సకి ఆనందం, ఉట్నూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌గోండ్‌సేవ సమితి నాయకులు పాల్గొన్నారు.

నేతలపై సస్పెన్షన్‌ను ఎత్తి వేసే ప్రసక్తే లేదు

● రాష్ట్ర పీసీసీ క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 15: అసెంబ్లీ ఎన్నికల్లో రెబల్స్ అభ్యర్థిని బరిలోకి దింపి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన నలుగురు నేతలను ఎట్టి పరిస్థితుల్లో క్షమించేది లేదని రాష్ట్ర పీసీసీ క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిపై ఆరేళ్లపాటు సస్పెన్షన్‌ను ఎత్తివేసే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. ఇటీవల డీసీసీ మాజీ అధ్యక్షుడు భార్గవ్‌దేశ్‌పాండే సస్పెన్షన్ ఎత్తివేత లేఖను ఉపసంహరించుకున్నామని చేసిన ప్రకటనను రద్దు చేస్తున్నామన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆదిలాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన పార్టీ అభ్యర్థిని ఓడించమని చెప్పిన వారిని క్షమించే పరిస్థితి ఉండదని తెలిపారు. ఈ మేరకు సస్పెన్షన్ కొనసాగింపు లేఖను మాజీ డీసీసీ అధ్యక్షుడు భార్గవ్‌దేశ్ పాండేకు పంపడంతో పాటు ఫోన్ ద్వారా సమాచారమిచ్చామన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదన్నారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాసరెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అలాగే పార్టీ ఓటమి కోసం పని చేసిన వారిపై ఆరేళ్ల పాటు బహిష్కరణ వేటు కొనసాగుతుందన్నారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షిదృష్టికి తీసుకెళ్లారు. ఆరేళ్ల పాటు ఆ నలుగురిపై సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని స్పష్టం చేశారని తెలిపారు.



సాఫ్ట్ బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటాలి

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, మార్చి 15: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బోథ్ ఏమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎనిమిదవ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ బాలికల జిల్లా సాఫ్ట్‌బాల్ పోటీలలో ముఖ్య అతిథిగా హజరై అయన మాట్లాడుతు విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు, నేరడిగొండ కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మిగిలిన క్రీడాకారు లు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సాఫ్ట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, సాఫ్ట్ బాల్ కోచ్‌లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మండల ప్రజాప్రతినిధులు, కేజీబీవీఎస్‌వో రజిత, తదితరులు పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 15: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమదైన గుర్తింపు సాధించాలన్నారు. సంఘ చైతన్యం కోసం మహిళలు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే బతుకమ్మ సంబరాలు, వినాయక నవరాత్రి వేడుకలు, దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మహిళ సభ్యుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్, కౌన్సిలర్ నంద నర్సింగ్, మహిళా విభాగం అధ్యక్షురాలు దేశెట్టి ప్రభ, జోగు రమని, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న జోగు రామన్న

సంక్షిప్త సమాచారం



సావాపూర్‌లో మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్

వినియోగదారులు వారి హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలి

జైనథ్, మార్చి 15: సమాజంలోని వినియోగదారులు వారి హక్కులు, బాధ్యతల గురించి తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సావాపూర్ గ్రామంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా న్యావిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ప్రతీఒక్కరు న్యాయచట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జిల్లా కార్యదర్శి క్షమా దేశ్ పాండే, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలి'

బోథ్, మార్చి 15: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పదవ తరగతి సెంటర్ల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తహసీల్దార్ సుభాష్ చంద్ర తెలిపారు. జిరాక్స్ మూసి ఉంచకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

తలమడుగు, మార్చి 15: పీఆర్‌టీయూ తెలంగాణ శాఖ తెలంగాణ సంఘం జిల్లా శాఖ తరపున మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎస్సెస్సీ పరీక్షకు హాజరు కాబోతున్న పిల్లలకు పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం తరపున పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపావత్ దినేష్, వేణు, మేకల రవికాంత్, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనుల ప్రారంభం

తాంసి, మార్చి 15: తాంసి మండల కేంద్రంలో ఎంపీ ల్యాండ్స్ రూ.6 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులకు శుక్రవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. మోదీ తోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో బీసీ సంఘం జిల్లా నాయకులు ఎక్కాల శ్రీనివాస్‌గౌడ్, పోచ్చరెడ్డి, విలాస్‌రెడ్డి, ధోని రామన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ పనులకు భూమిపూజ

బోథ్, మార్చి 15: మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ మూడు లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఆ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం గ్రామ ఎంపీటీసీ సునీత రోహిదాస్ భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్, ఎంపీపీ తుల శ్రీనివాస్ సహకారంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్‌ను అగ్రగామిగా నిలపాలి

● రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ● జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న మంత్రి సీతక్క



హాజరైన ఉమ్మడి జిల్లా అధికారులు

ఉట్నూర్, మార్చి 15: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాలు సందర్శించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ భవనంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా అధికారులందరు టీముగా సమన్వయంతో పని చేయాలని, యువత గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఆదిలాబాద్‌ను వెనుకబడిన జిల్లా అనే పేరును రూపుమాపి అగ్రగామిగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షిషా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్, మంచిర్యాల కలెక్టర్ సంతోష్, ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రె, నాలుగు జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అటవీవీ శాఖ అధికారులతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాను అగ్రగామిగా నిలపాలని, అందుకు తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువగా ఉందని వేసవిలో తగు జాగ్రత్తలు పాటించి నీటిఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో వచ్చే వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్, డీఆర్డీఏ, ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బి, జిల్లా అభివృద్ధి శాఖల అభివృద్ధి పనుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పచ్చదనంతో కళకళలాడాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే వెడ్మబొజ్జు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి రూ. మూడు కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో ఉమ్మడి జిల్లాలోని ప్రజలకు ఇబ్బందులు జరుగకుండా ఉండడానికి ఇన్‌చార్జీ మంత్రి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.



ఐదు రూపాయలకే భోజనం క్యాంటిన్ ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

● గిరిజన క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి

ఉట్నూర్: ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటిన్‌ను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ప్రారంభించారు. గిరిజన భవన్‌కు చేరుకున్న వెంటనే నూతన కలెక్టర్ రాజార్షిషా పూలమొక్క అందించి స్వాగతం పలికారు. కోలాం గిరిజన మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోలాం గిరిజన మహిళలు మంత్రి సీతక్కకు నుదుట బొట్టు పెట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్థానిక గిరిజన భవన్‌లో గిరిజన క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్లేట్ మీల్స్ రూ.5, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2గంటల వరకు ఉంటుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్యాంటిన్ ఏర్పాటు చేయడం వలన నలుగురు కోలాం గిరిజనులకు ఉపాధి లభించిందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వత షెడ్డు కోసం టెండరు ఖరారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా, ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఎస్పీ గౌస్‌ఆలం, డీఎస్పీ నాగేందర్, డీడీ దిలీప్‌కుమార్, ఏటీడీవో క్రాంతికుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గుగ్గిళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు



పేర్కగూడలో గాలికుంటు నివారణ టీకా వేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్, మార్చి 15: ఉట్నూర్ మండలంలోని పేర్కగూడలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధి టీకాలను వేశారు. ఆయన మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించే జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇందులో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బానోతుకిషన్, ఏందా పశు వైద్యాధికారి రాథోడ్ రమేష్, మాజీ సర్పంచ్ జాదవ్ హరినాయక్, మెంగం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశు పోషకులు ప్రతీ ఒక్కరు దగ్గరుండి టీకాలు వేయించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల పశు వైద్యశాలలో ఉచిత టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయిస్తే మూడు సంవత్సరాల వరకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఏడీఏ రాథోడ్ రామారావ్, పశువైద్యాధికారి ఆనంద్‌కుమార్, వైద్య సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

శనివారం	ఆదివారం
ఇఫ్తార్	సహర్
సా.6.32	ఉ.5.01



అపనిందలు మోపే, ఇతరులపై చాడీలు చెప్పే ప్రతీఒక్కడికి వినాశనం తప్పదు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలి : పోలీసులు

తానూర్, మార్చి 15 : చట్టాలపై విద్యారులు అవగాహన కలిగిఉండాలని తానూర్ ఎస్సై సందీప్ అన్నారు. మండల కేంద్రం తానూర్‌లోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు సైబర్‌క్రైంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు సోషల్‌మీడియాపై అవగాహన పెంచు కోవాలన్నారు. ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ఆపద సమయంలో ఏవిధంగా స్పందించాలో పోలీసు సిబ్బంది వివరించారు. ఆరోగ్యంగా ఫిట్‌నెస్‌తో ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలని తెలిపారు. చదువుతో పాటు సమాజాన్ని కూడా గ్రహించాలన్నారు.



తల్లి పాలు బిడ్డకు శ్రీరామ రక్ష

బోథ్, మార్చి 15 : తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షా అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్. లలిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దన్నూర్ గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో పోషక పక్ష వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు కేవలం పాలు పట్టాలని దీంతో బిడ్డకు ఆరోగ్యపరంగా ఎంతో మంచిదన్నారు. పాలు పట్టకపోతే భవిష్యత్తులో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి తగుతుందన్నారు. అంతేగాక గర్భిణీ సమయంలో ఆకుకూరలు, బెల్లం, పాలు గుడ్లు తీసుకోవాలని సూచించారు. వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పుట్టిన బిడ్డకు ముర్ర పాలు తాగించాలని వివరించారు. ప్రతి నెల టీకాలు కచ్చితంగా ఇప్పించాలని కోరారు. టీకాల వల్ల కలిగే లాభాలు వివరించారు. ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు అంగన్‌వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

ఝురీ గ్రామంలో దేశీదారు పట్టివేత

తానూర్, మార్చి 15 : మండలంలోని ఝురీ గ్రామంలో గురువారం రాత్రి దేశీదారు పట్టుకున్నట్లు ఎస్సై లోకం సందీప్ తెలిపారు. రూ. 1480 విలువ గల 3.7లీటర్ల దేశీదారు పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.




ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం
HISTORY IS BEING REWRITTEN నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

BHUVANESHWARI PICTURES


విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

నేడే చూడండి
SAI RAM SHANKAR'S BEST MUSICAL COMEDY AND FAMILY ENTERTAINER



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
గలేరియా - పంజాగుట్ట 11.00am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 10.25am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm
SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

SUPER HIT నేడే చూడండి



ఆర్టి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 4.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
NAVODAYA PICTURES 9505093322, 9848028739

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలి : పోలీసులు

తానూర్, మార్చి 15 : చట్టాలపై విద్యారులు అవగాహన కలిగిఉండాలని తానూర్ ఎస్సై సందీప్ అన్నారు. మండల కేంద్రం తానూర్‌లోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు సైబర్‌క్రైంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు సోషల్‌మీడియాపై అవగాహన పెంచు కోవాలన్నారు. ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ఆపద సమయంలో ఏవిధంగా స్పందించాలో పోలీసు సిబ్బంది వివరించారు. ఆరోగ్యంగా ఫిట్‌నెస్‌తో ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలని తెలిపారు. చదువుతో పాటు సమాజాన్ని కూడా గ్రహించాలన్నారు.



తల్లి పాలు బిడ్డకు శ్రీరామ రక్ష

బోథ్, మార్చి 15 : తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షా అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్. లలిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దన్నూర్ గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో పోషక పక్ష వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు కేవలం పాలు పట్టాలని దీంతో బిడ్డకు ఆరోగ్యపరంగా ఎంతో మంచిదన్నారు. పాలు పట్టకపోతే భవిష్యత్తులో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి తగుతుందన్నారు. అంతేగాక గర్భిణీ సమయంలో ఆకుకూరలు, బెల్లం, పాలు గుడ్లు తీసుకోవాలని సూచించారు. వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పుట్టిన బిడ్డకు ముర్ర పాలు తాగించాలని వివరించారు. ప్రతి నెల టీకాలు కచ్చితంగా ఇప్పించాలని కోరారు. టీకాల వల్ల కలిగే లాభాలు వివరించారు. ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు అంగన్‌వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

ఝురీ గ్రామంలో దేశీదారు పట్టివేత

తానూర్, మార్చి 15 : మండలంలోని ఝురీ గ్రామంలో గురువారం రాత్రి దేశీదారు పట్టుకున్నట్లు ఎస్సై లోకం సందీప్ తెలిపారు. రూ. 1480 విలువ గల 3.7లీటర్ల దేశీదారు పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.



ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం
HISTORY IS BEING REWRITTEN
నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

BHUVANESHWARI PICTURES


విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

నేడే చూడండి
SAI RAM SHANKAR'S
BEST MUSICAL COMEDY AND FAMILY ENTERTAINER



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
గలేరియా - పంజాగుట్ట 11.00am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 10.25am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm
SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

SUPER HIT నేడే చూడండి



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 4.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
NAVODAYA PICTURES 9505093322, 9848028739


మాజీ సీఎం కేసీఆర్‌తో ముథోల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఎన్నికల హడావిడి

- ప్రధాన పార్టీల్లో మొదలైన సందడి
- షెడ్యూల్ కోసం ఎదురుచూపులు
- ఖరారవుతున్న అభ్యర్థిత్వాలు
- జిల్లాలో మారుతున్న సమీకరణలు

నిర్మల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్నికల హడావిడి మొదలైంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు షెడ్యూల్ ఎప్పుడు వెలువడుతుందన్న ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి శనివారం ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశాలున్నట్లు సంకేతాలు వస్తున్న కారణంగా ఇక ప్రధాన పార్టీలన్నీ అప్రమత్తమవుతున్నాయి. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థిత్వాలు ఖరారైన సంగతి తెలిసిందే. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం మాత్రం ఇంకా ఖరారుకాకపోవడంతో ఆ పార్టీ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి చాలా మంది టికెట్‌ను ఆశిస్తున్న కారణంగా ఆ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తుందంటున్నారు. బీజేపీ పార్టీ మాత్రం సిట్టింగ్ ఎంపీని పక్కన పెట్టి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ గెడంనగేష్‌కు టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈయన అభ్యర్థిత్వంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికి చివరకు అధిష్ఠానం ఆదేశాలను అందరూ శిరసావహించే అవకాశాలున్నాయంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో గత పదిరోజుల నుంచి రాజకీయంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలను తీవ్రతరం చేస్తుండడంతో ఆ పార్టీలోనే వ్యతిరేకత మొదలైంది. ఇంద్రకరణ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గత నాలుగైదు రోజుల నుంచి పెద్దఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇంద్రకరణ్‌రెడ్డి మాత్రం హైదరాబాద్‌లోనే మకాం వేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక వ్యవహారంపై తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఈ చేరికల వ్యవహారం దుమారం రేపుతోందంటున్నారు. ఇంద్రకరణ్‌రెడ్డిని చేర్చుకోవద్దంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేస్తున్న ఆందోళనలపై ఆ పార్టీ అధిష్ఠానం ఎలా వ్యవహరిస్తుందోనన్న ఆసక్తి నెలకొంటోంది.

కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై ఉత్కంఠ

కాగా ఇప్పటికే బీజేపీ పార్టీ గెడం నగేష్‌ను బీఆర్ఎస్ పార్టీ ఆత్రం సక్కును తమ పార్టీ లోక్‌సభ అభ్యర్థులుగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటి వరకు అభ్యర్థిత్వంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అభ్యర్థి ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో మారుతున్న సమీకరణలను కాంగ్రెస్ పార్టీ నిశితంగా గమనిస్తూ తమ అభ్యర్థి ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లోని అసంతృప్తులను తమ వైపు తిప్పుకొని కౌంటర్ రాజకీయాన్ని కొనసాగించే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతోందంటున్నారు. ఎదుటి పార్టీల కీలకనేతలను సైతం పార్టీలో చేర్పించుకొని అవసరమైతే టికెట్ వారికే ఇచ్చే యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. దీనికి తోడుగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అభ్యర్థిత్వం విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోందని అంటున్నారు. ఆదివాసీ తెగకు చెందిన వెడ్మబొజ్జు ప్రస్తుతం ఆ పార్టీలో బలమైన ప్రజా ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఓ దశలో ఆయననే పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దించే యోచనలో కూడా పార్టీ ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే జరిగితే మూడు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులుగా ఆదివాసీలను రంగంలోకి దించాయని చెప్పవచ్చు.

మారనున్న సమీకరణలు

కాగా రోజు రోజుకు లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండడం పార్టీ ఫిరాయింపుల పర్వం ముమ్మరం కానుండడంతో రాజకీయ సమీకరణలన్నీ తలకిందులవుతున్నాయంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ నగేష్ అనూహ్యంగా బీజేపీలో చేరిపోవడం, బీజేపీ ఆయనకే లోక్‌సభ అభ్యర్థిత్వం ఖరా రు చేసిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించిన ఖానాపూర్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబులతో పాటు సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావ తీవ్ర అసంతృప్తికి గురైనట్లు చెబుతున్నారు. ఇప్పటికే వీరంతా తమ అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి చర్చలు జరుపుతున్నారంటున్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులతో పాటు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన చేరికను పార్టీ శ్రేణు లు అడ్డుకుంటున్నాయి. అయితే అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న అంశమే ప్రస్తుతం చర్చకు తావిస్తోంది.


షెడ్యూల్‌పైనే అందరి దృష్టి

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌పైనే అందరి దృష్టి కేంద్రీకృతమవుతోంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే బహుశా ఇదే రోజున ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చని చెబుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినట్లయితే ఇక ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సీరియస్‌గా రంగంలోకి దిగనున్నాయంటున్నారు. మొత్తం లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో నుంచి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగతా రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొనసాగుతున్నారు. బీజేపీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల సరళిని లెక్కలు వేసుకొని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుండగా రాష్ట్రంలో ప్రభుత్వం తమదే అయినందున ఈ సారి గెలుపు ఖాయమన్న ధీమాలో కాంగ్రెస్ శ్రేణులున్నాయి.



సిరాల ప్రాజెక్టు పునరుద్ధరణకు
రూ.12.37 కోట్ల నిధులు మంజూరు

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్


విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్

భైంసా, మార్చి 15 : గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న భైంసా మండలంలోని సిరాల ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.12.37 కోట్ల నిధులు మంజూరు చేసినట్లుగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ వెల్లడించారు. శుక్రవారం భైంసాలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల మూలంగా ప్రాజెక్టు కట్ట తెగిపోవడమే కాకుండా పలు చోట్ల కాలువ కోతకు గురయ్యిందన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టులోని నీటినిల్వలు పూర్తిగా లేకుండా పోయయన్నారు. రబీ పంటలకు సాగునీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం శుక్రవారం ప్రాజెక్టు పునరుద్ధరణకు రూ.12.37 కోట్లు నిధులను విడుదల చేస్తూ జీవో విడుదల చేసినట్లుగా వివరించారు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు గాను ప్రాజెక్టు పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా వెల్లడించారు.

అడెల్లి ఆలయంలో పూజలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే


ఎమ్మెల్యేను శాలువాతో సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

సారంగాపూర్, మార్చి 15 : మండలంలో గల అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మొక్కులను మొక్కారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్ అమ్మవారికి హారతినిచ్చి పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది రమణారావు ఆయనను శాలువాతో సన్మానించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

దస్తూరాబాద్, మార్చి 15 : గర్భిణీ స్త్రీలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చందన సూచించారు. శుక్రవారం మండలంలోని 22 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై అవగాహన రక్తహీనత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 వారాల్లోపు గల గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి టి. వేణుగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, స్టాఫ్ నర్స్ పల్లవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో ..


లక్ష్మణచాంద, మార్చి 15 : మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో నాగమణి మాట్లాడుతూ... చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక పదార్థాల గురించి, పోషకాహార ప్రాధాన్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పసుపుల భాగ్యవతి, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హైస్కూల్‌లో ఆందోళన చేపట్టిన ఏబీవీపీ ప్రతినిధులు

నిబంధనలను ఉల్లంఘించిన
ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

భైంసా, మార్చి 15 : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో ఒంటిపూట బడుల నిర్వాహణ నిబంధనలను ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. శుక్రవారం పట్టణ పరిధిలోని వాసవి హైస్కూల్, నారాయణ హైస్కూల్‌లలో ఒంటిపూట బడుల నిబంధనలను బేఖాతరు చేస్తూ మధ్యాహ్నం వేళలో తరగతులు నిర్వహిస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళనలు చేపట్టింది. ఏబీవీపీ ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ గంగా ప్రసాద్ సారథ్యంలో భైంసా నగర కార్యదర్శి చంద్రకాంత్, డివిజన్ ప్రతినిధి ప్రవీణ్ నేతృత్వంలో పరిషత్ శ్రేణులు రెండు పాఠశాలల ఎదుట నిరసనలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులను నిలదీసారు. దీంతో ఖంగుతిన్న రెండు పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులకు సెలవు ప్రకటించి ఇళ్లకు పంపించి వేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ గంగాప్రసాద్ సారథ్యంలో భైంసా నగర కార్యదర్శి చంద్రకాంత్‌లు మాట్లాడుతూ విద్యాశాఖాధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక నుంచి విద్యా సంవత్సరం ముగిసే వరకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బడులు ఒంటిపూట మాత్రమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వెల్లడించారు.

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం


ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ను సన్మానిస్తున్న నిర్మల్ మున్సిపల్ చైర్మన్

ఖానాపూర్, మార్చి 15 : ఇటీవల ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన చిన్నం సత్యనారాయణను శుక్రవారం నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణను నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల మనసులు గెలుచుకునేలా పనిచేయాలని ఆయన సత్యనారాయణకు సూచించారు. రాజకీయాలలో ఒడిదుడుకులు సహజమేనని అవకాశం వచ్చినప్పుడే ప్రజలకు తామేంటో నిరూపించుకోవాలని సత్యనారాయణకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, తదితరులున్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

సారంగాపూర్, మార్చి 15 : మండల కేంద్రంలో గల రాజీవ్‌కాటన్ మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు పేర్కొంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న ధాన్యం మార్కెట్ యార్డ్‌లోకి విక్రయించడానికి తీసుకువచ్చినా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో మొక్కజొన్న ధాన్యం విక్రయించడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకొని పాలకులు, సంబంధిత అధికారులు వెంటనే మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరారు.

శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక

ముథోల్, మార్చి 15 : ముథోల్ మండలంలోని ముద్గల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అసెంచర్ - ఈడీఐఐ ఆధ్వర్యంలో ఆహారం - వ్యవసాయ ఉత్పత్తులపై శిక్షణకై అభ్యర్థుల ఎంపిక కోసం పరీక్ష నిర్వహించారు. మహిళలను ఉద్దేశించి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కార్తీక్, డా. విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ... శిక్షణను పూర్తి చేసి ప్రతి మహిళ వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. మహిళలు స్వావలంబన సాధించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీవో శిరీష, ఏఈవో విలాస్, మాస్టర్ ట్రైనర్ దేవేందర్, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపాలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

- అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నిర్మల్ కల్చరల్, మార్చి 15 : వస్తువులు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లోపిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వస్తువులు కొన్నప్పుడు రసీదు పొందాలన్నారు. అది హక్కు అని అన్నారు. హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినియోగదారులకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే నాణ్యమైన రేషన్ సరుకులు వినియోగదారులకు పారదర్శకంగా అందజేయాలని వివరించారు. ఆర్డీవో రత్న కళ్యాణి, సివిల్ సప్లై డీఎం శ్రీకళ, మెప్మా పీడీ సుభాష్, ఎల్డీఎం చంద్రశేఖర్, రేషన్, గ్యాస్‌డీలర్లు, పెట్రోల్‌బంక్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన తహసీల్దార్ల సమావేశంలో ఎన్నికల నిర్వహణపై సూచనలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల అంశాలను అధికారులతో చర్చించారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెండింగ్ దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలన్నారు. జరిమానాలు విధించాలన్నారు. ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఐకే రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

అని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యకర్తల నిరసనలు


డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, మార్చి 15 : మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిరసనలు వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్ల మంత్రిగా ఉండి అధికారదాహంతో అక్రమంగా సంపాదించుకున్న అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. స్థానిక డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు నివాసంలో మాజీ మంత్రిని చేర్చుకోవద్దంటూ నినాదాలు చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి అతని కుటుంబీకులు అక్రమంగా ఆక్రమించుకున్న చెరువులు, కందకాలు, డి-1 పట్టాలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత రాజకీయ చరిత్ర అంతా ఊసరవెల్లి లాగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ జెండా పట్టుకుంటూ, 30 సంవత్సరాల రాజకీయంలో విలువలు సిద్ధాంతం లేని వ్యక్తి మాజీ మంత్రి అల్లోల అని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా మంత్రిగా ఉండి కనిపించిన చెరువుని, గుడిని, గుడిలో ఉన్న లింగాన్ని, భూములను, మున్సిపల్ ఉద్యోగాల్లో అవినీతికి పాల్పడి ఇప్పుడు కాంగ్రెస్ వైపు ఎందుకు చూస్తున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి కుటుంబ అధికార దాహాన్ని భరించలేకనే ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోబెడితే సిగ్గు లేకుండా అధికార పార్టీలోకి వస్తానంటున్నావని మండిపడ్డారు. 78 సంవత్సరాలు వచ్చినా ఇంకా అధికార దాహం తీరలేదా అని ప్రశ్నించారు. ఇలాంటి నాయకుడిని పార్టీలో చేర్చుకోవద్దంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించాలని కోరారు. కబ్జాకోరు మాజీ మంత్రి పార్టీలోకి వస్తే కాంగ్రెస్‌కు తీవ్రనష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దంటూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అవినీతి భూకబ్జాల బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవద్దంటూ విన్నవించారు.

బ్లాక్ మెయిలర్స్..చీటర్లను పార్టీలో చేర్చుకోం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

బ్లాక్ మెయిలర్స్ చీటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు స్పష్టతనిచ్చారు. మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత ఇంద్రకరణ్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి చేర్చుకోవద్దంటూ నిరసన ఆందోళన కార్యక్రమాలను పార్టీ అధిష్ఠానం గమనిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.. ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చే విషయం తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

సారంగాపూర్, మార్చి 15 : మండలంలోని మలక్ చించోలి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని శుక్రవారం మహిళలు బస్టాండ్ సమీపంలో నిర్మల్ మలక్ చించోలి రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలను వివరాలు అడిగి తెలుసుకుని ధర్నా రాస్తారోకోను విరమింపజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినప్పటికీ గ్రామానికి ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడంతో ఇతర గ్రామాలకు రాకపోకలను కొనసాగించాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయవలసి వస్తుందని వెంటనే సంబంధిత అధికారులు గ్రామానికి బస్సు రాకపోకలను కొనసాగించాలని మహిళలు కోరారు.

ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన జడ్పీటీసీ

మలక్ చించోలి గ్రామానికి చెందిన మహిళలు ధర్నా రాస్తారోకో చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్‌లు ఫోన్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్సు రాకపోకలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

సంక్షిప్త సమాచారం

కార్ల్‌మార్క్స్ వర్ధంతి


మార్క్స్ వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, మార్చి 15 : కార్ల్‌మార్క్స్ 141 వ ర్ధంతిని శుక్రవారం నిర్మల్‌లోని ప్రజాపంథా కార్యాలయంలో నిర్వహించారు. మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు కె.రాజన్న మాట్లాడుతూ... మానవచరిత్రలో అత్యంత ప్రభావశీలమైన వ్యక్తుల్లో కార్ల్‌మార్క్స్ ఒకరన్నారు. ఆర్థికశాస్త్రంలో ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. మార్క్స్ సిద్ధాంతం అటు ప్రశంసలు, విమర్శలకు చోటు కల్పించిందన్నారు. ఆయన ఆశయాల సాధనకు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తుందన్నారు. నాయకులు ఆర్. రామలక్ష్మణ్, కిషన్,సాయన్న, లక్ష్మణ్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్
సరఫరా ఉండని ప్రాంతాలు

నిర్మల్ కల్చరల్, మార్చి 15 : దివ్యనగర్ సబ్‌స్టేషన్ నెలవారీ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరా ఈ క్రింది ప్రాంతాల్లో ఉండదని ఏడీఈ పి. రవి తెలిపారు. ఉదయం 10 నుండి 11:30 వరకు దివ్యనగర్, ఏఎన్‌రెడ్డి కాలనీ, శాంతినగర్, వినాయక్ నగర్, కుర్రన్నపేట్, బ్రహ్మపురి, వెంకట్రాదిపేట్, బాలాజీవాడ, దత్తాత్రేయ నగర్, షేక్‌సాబ్‌పేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది.

ప్రమాదకర విద్యుత్ స్తంభం తొలగింపు


స్తంభాన్ని తొలగిస్తున్న దృశ్యం

ఖానాపూర్, మార్చి 15 : మండల కేంద్రంలోని టవర్స్ కాలనీలో గల ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పరిమిలత సురేష్ ఆధ్వర్యంలో తొలగించారు. ఇటీవల కాలంలో టవర్స్ కాలనీలో విద్యుత్ స్తంభం పూర్తిగా దెబ్బతిని ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్థానిక కౌన్సిలర్ పరిమి లత సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పం దించిన పరిమి లతసురేష్ విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులు స్పందించి శుక్రవారం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి అదే స్థానంలో మరో నూతన విద్యుత్ స్తంభాన్ని అమర్చారు. దీంతో సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ పరిమి లత సురేష్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక

నిర్మల్ కల్చరల్, మార్చి 15 : హైదరాబాద్ బేగంపేట్ పబ్లిక్‌స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి లక్కీడ్రా ద్వారా శుక్రవారం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఎంపిక చేశారు. తురాటి గ్రామానికి చెందిన గడ్డం తన్వి ఎంపికైంది. 14 మంది దరఖాస్తులు చేసుకోగా 9 మంది హాజరయ్యారు. పేద విద్యార్థులు ప్రభుత్వ అవకాశాలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.